***RELEASED FROM***
***CPI(M) state office***
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

**- వామపక్ష పార్టీలు**

**ప్రచురణార్థం/ప్రసారార్థం:**

**తేది: 24 జనవరి, 2018,**
**విజయవాడ.**

## అక్రమ అరెస్టులను ఖండించండి

గొట్టిపాడు దళితులపై గత 23 రోజులుగా సాగుతున్న సాంఘిక బహిష్కరణ ఎత్తివేయాలని ఛలో గొట్టిపాడుకు వెళ్తున్న వామపక్షాలు, దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

ఈ నెల 1వ తేదీన గొట్టిపాడు గ్రామంలో దళితులపై దాడి చేసిన అగ్రకుల పెత్తందారులు వారిని వెలివేసి కౌలుకు ఇచ్చిన పొలాలు వెనక్కు తీసేసుకున్నారు. రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న ప్రాంతంలో దళితులకు ఇంత అన్యాయం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం వారికి రక్షణ కల్పించే చర్యలు ఏమీ తీసుకోకపోగా పెత్తందారులకే వత్తాసు పలుకుతోంది. దాడికి పాల్పడిన వారిని శిక్షించాలని, సాంఘిక బహిష్కరణ ఎత్తివేయాలని కోరుతూ దళితులకు మద్దతుగా ఛలో గొట్టిపాడు నిర్వహిస్తున్న వామపక్షాలు మరియు దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలను గుంటూరు, ప్రత్తిపాడులో అక్రమ అరెస్టులు చేశారు. రాష్ట్ర నాయకులను ముందస్తు అరెస్టు చేసి గత రెండు రోజులుగా స్టేషన్లు మార్చుతూ నిర్బంధించారు. అరెస్టైన వారిలో గొట్టిపాడు దళితుల సంఘీభావ కమిటీ కన్వీనర్ శాంతి కుమార్, వై.కోటేశ్వరరావు, కె.వినయ్‌కుమార్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దడాల సుబ్బారావు, డి.రమాదేవి, గుంటూరు పశ్చిమ జిల్లా కార్యదర్శి గద్దె చలమయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నేతాజీ, రాధాకృష్ణ, సిపిఐ గుంటూరు నాయకులు అజయ్ కుమార్, ఆర్.ఆదేశ్వరరావు, కె.ఈశ్వరరావు, వెంకటేశ్వరరెడ్డి, సిపిఐ ఎం.ఎల్.న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి నాగండ్ల బ్రహ్మయ్య, ఎ.ఐ.కె.ఎం.ఎస్. జిల్లా నాయకులు పోతురాజు, పిడిస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.గణిరాజు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రసాద్, ప్రగతి శీల న్యాయవాదుల సంఘం వేదిక నాయకులు ఎస్.సురేష్ తదితరులతో సహా 129 మంది ఉన్నారు.

దళితులపై సాంఘిక బహిష్కరణ ఎత్తివేయాలని, అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, గొట్టిపాడు దళితులపై దాడులు చేసిన వారిని శిక్షించాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

**(కె.రామకృష్ణ)**
సిపిఐ

**(వై.వెంకటేశ్వరరావు)**
సిపిఐ(యం)

**(వై.సాంబశివరావు)**
సిపిఐ(యంఎల్) న్యూడెమొక్రసీ

**(గుర్రం విజయకుమార్)**
సిపిఐ(యంఎల్)

**(యం.వెంకటరెడ్డి)**
యంసిపిఐ(యు)

**(బి.బంగార్‌రావ్)**
సిపిఐ(యంఎల్)లిబరేషన్

**(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**
సిపిఐ(యంఎల్) న్యూడెమొక్రసీ

**(బి.ఎస్. అమర్‌నాథ్)**
యస్‌యుసిఐ(సి)

**(పి.వి.సుందరరామరాజు)**
ఫార్వర్డ్‌బ్లాక్

**(జానకి రాములు)**
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ